
వేమనపల్లి : చామనపల్లి యువకులతో ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య


బెల్లంపల్లి రూరల్ : ఆకెనపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారం చేస్తున్న దుర్గం చిన్నయ్య


కాసిపేట : బీఆర్ఎస్‌లో చేరిన మైనార్టీ యూత్‌తో బీఆర్ఎస్ నాయకులు

# తెలంగాణకు కేసీఆరే శ్రీరామ రక్ష

- బెల్లంపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య
- అన్ని మండలాల్లో విస్తృత ప్రచారం

కాసిపేట, నవంబర్ 5 : రాష్ర్టానికి సీఎం కేసీఆరే శ్రీరామ రక్ష అని బెల్లంపల్లి ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి దుర్గం చిన్నయ్య పేర్కొన్నారు. ఆదివారం బెల్లంపల్లి మండలంలోని సోమగూడెం భరత్ కాలనీలో బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా సోమగూడెం సర్పంచ్ కొరికొప్పుల ప్రమీలాగౌడ్ ఆధ్వర్యంలో మహిళలు మంగళహారతులతో, పూల మాలలతో, డప్పు చప్పుళ్లతో ఘనంగా స్వాగతం పలికారు. ర్యాలీగా ఎమ్మెల్యేతో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు కలిసి వచ్చి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దుర్గం చిన్నయ్య మాట్లాడుతూ తెలంగాణలో దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలు అమలు చేసినట్లు ఇప్పుడు మళ్లీ గెలిచిన వెంటనే రూ.400లకే గ్యాస్, రూ.5000 పింఛన్, మహిళలకు రూ.3000 తదితర హామీలు ఇచ్చినట్లు తెలిపారు. బెల్లంపల్లిలో చేయి గుర్తుకు వచ్చే అభ్యర్థి కనీసం ఎప్పుడైనా కనిపించాడా అని గుర్తు చేశారు. ఎన్నికల సమయంలో మాత్రమే వచ్చి డబ్బులతో గెలుస్తామని విర్ర వీగేవారికి బుద్ధి చెప్పాలన్నారు. స్థానికంగా ఉండి ఎమ్మెల్యేగా సేవలందిస్తూ మీలో ఒక్కడిగా ఉన్నానని, కరోనా సమయంలో కూడా ఎవరూ జాడ లేరని, స్థానిక మీ ఎమ్మెల్యేగా మీకు అందుబాటులో ఉండి ప్రజలకు సేవ చేశానని, గ్రామాల్లో కూడా బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు సేవలు అందించారన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తూ అభివృద్ధి చేసిన మాకు మరో సారి భారీగా మెజార్టీని కట్టబెట్టాలన్నారు. డబ్బులతో బెల్లంపల్లిలో ఓట్లను కొందామని చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టి చిత్తుగా ఓడించాలన్నారు. సోమగూడెంలో సింగరేణి స్థలాలకు ఇళ్ల పట్టాలివ్వాలని స్థానికులు కోరగా పట్టాలు ఇప్పించేందుకు హామీ ఇచ్చారు. సోమగూడెం సింగరేణి ప్రాంతం కావడంతో టీబీజీకేఎస్ నాయకులు, పలువురు కార్మికులు వచ్చి ఎన్నికల ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్యకు మద్దతు తెలిపారు. బీఆర్ఎస్‌కు మద్దతుగా ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్యకు ఓటు వేసి గెలిపించుకుంటామని కార్యకర్తలు, గ్రామస్తులు, నాయకులు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ తొంగల సత్యనారాయణ, సర్పంచ్ కొరికొప్పుల ప్రమీలాగౌడ్, టీబీజీకేఎస్ ఏరియా కార్యదర్శి వొడ్నాల రాజన్న, శుభాష్ రావు, కొమ్మెర లక్ష్మణ్, రంగు రవి తేజ, జాడి ప్రమీలా, ఊరగొండ జ్యోతి, సల్మా, కొరకొప్పుల రమాదేవి, శంకర్‌గౌడ్, వొడ్నాల సత్యనారాయణ, చంద్రగిరి సంపత్, ప్రజలు తదితరులున్నారు.


కాసిపేట : సోమగూడెంలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య


బెల్లంపల్లి : బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య

**బీఆర్ఎస్‌లోకి దేవాపూర్‌లో మైనార్టీ యూత్**

కాసిపేట మండలంలోని దేవాపూర్‌లో 30 మంది మైనార్టీ యూత్ సభ్యులు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొల్లు రమణారెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ మేరకు మండల అధ్యక్షుడు బొల్లు రమణారెడ్డి, నాయకులు మైనార్టీ యూత్‌కు బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆదివారం మైనార్టీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మడావి అనంతరావు, సర్పంచ్ ఆడె జంగు, గడ్డం పురుషోత్తం, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు వడ్లూరి మల్లేశ్, కనక గోవర్ధన్, ధర్మారావు, నారాయణ, మైనార్టీ సెల్ అధ్యక్షుడు సాజిద్, మైనార్టీ నాయకులు రహెమాన్, హైదర్, అఫ్జల్, ఖాసీం, సాగీర్, ఖదీర్, నాయకులు ఆనంద్, సుధీర్, సంజీవ్, నరేశ్, ప్రణయ్ పాల్గొన్నారు.

**వేమనపల్లి మండలంలో..**

వేమనపల్లి, నవంబర్ 5 : మండలంలోని చామనపల్లి గ్రామానికి చెందిన 30 మంది యువకులు బెల్లంపల్లిలో బీఆర్ఎస్ బెల్లంపల్లి అభ్యర్థి, ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి దుర్గం చిన్నయ్య కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. యువకులు మాట్లాడుతూ మా మొదటి ఓటును దుర్గం చిన్నయ్యకు వేస్తామని పేర్కొన్నారు.

**బొమ్మెనలో నాయకుల ప్రచారం..**బొమ్మెన గ్రామంలో మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు కోలి వేణుమాధవ్‌రావు ఆదేశాల మేరకు బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు ఆదివారం ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జెల్ల మొండి, ఉపసర్పంచ్ మహేశ్‌రెడ్డి, నాయకులు అశోక్‌గౌడ్, పర్వతాలు, లింగయ్య, అశోక్, రమే శ్, రవికుమార్, లక్ష్మణ్, రాజశేఖర్, శరత్, విఘ్నే శ్, ప్రశాంత్, చరణ్ తదితరులున్నారు.

**ఎమ్మెల్యే సతీమణి జయతార ఇంటింటా ప్రచారం**

బెల్లంపల్లి, నవంబర్ 5: బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య సతీమణి జయతార ఆదివారం ఇంటింటా ప్రచారం చేశారు. బెల్లంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 1, 14 వార్డుల్లో ఆమె గడపగడపకూ తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్యను ముచ్చటగా మూడవసారి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. సీఎం కేసీఆర్ అవలంబిస్తున్న ప్రజా సంక్షేమ, అభివృద్ధి పథకాలు, నియోజకవర్గంలో ఎమ్మెల్యే చేసిన అభివృద్ధిని చూసి కారు గుర్తును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తెలిపారు. ఈ నెల 8న తిలక్‌స్టేడియంలో నిర్వహించే సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత, కౌన్సిలర్ సూరం సంగీత, నాయకులు సూరం భానేశ్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

**ప్రజలే నా బలం బలగం..**

బెల్లంపల్లిరూరల్, నవంబర్ 5: ప్రజలే తన బలం, బలగమని బీఆర్ఎస్ బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దుర్గం చిన్నయ్య అన్నారు. ఆదివారం ఆయన బెల్లంపల్లి మండలంలోని లింగాపూర్, ఆకెనపల్లి, దుబ్బబుచ్చయ్యపల్లి, పాత బెల్లంపల్లి, కన్నాల గ్రామ పంచాయతీల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎన్నికల ప్రచారం చేశారు. ముందుగా లింగాపూర్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచారానికి వచ్చిన దుర్గం చిన్నయ్యకు ప్రజలు పూలమాలలతో ఘనంగా స్వాగతం పలికారు. గ్రామంలో ఇంటింటా ప్రచారం చేశారు. లింగాపూర్ గ్రామం అభివృద్ధికి తాను శాయశక్తుల కృషి చేశానన్నారు.తనపై పోటీలో ఉన్న కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వినోద్ కుటుంబం విదేశాల్లో స్థిరపడిందని,అతనికి ఓట్లేసి గెలిపిస్తే ప్రజలకు అందుబాటులో ఉండకుండా విదేశీ టూర్లతో కాలం గడిపేస్తాడన్నారు. ప్రజలు ఓట్లేసి గెలిపిస్తే లింగాపూర్ చెరువుకట్టపై బీటీ రోడ్డుతో పాటు లింగాపూర్ నుంచి ఆకెనపల్లి ఎస్సీ కాలనీ వరకు బీటీ రోడ్డు సౌకర్యం కల్పిస్తానన్నారు. ఆకెనపల్లిలో దుర్గం చిన్నయ్య నిర్వహించిన ఎన్నికల ప్రచారానికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాన్ని ప్రారంభించినట్లు చెప్పారు. విద్యుత్ సబ్ స్టేషన్ మంజూరుకు కృషి చేశానన్నారు. విద్యార్థులకు, నిరుద్యోగులకు పోటీ పరీక్షల కోసం ఉచితంగా కోచింగ్ కేంద్రాన్ని నిర్వహించానని గుర్తు చేశారు. కరోనా సమయంలో ఇంటింటికీ తిరిగి సేవలందిస్తూ ప్రజల్లో ఉన్నానన్నారు. 2004లో చెన్నూర్‌లో ప్రజలు ఓట్లేసి గెలిపిస్తే కార్మికశాఖ మంత్రిగా గడ్డం వినోద్ ఒరగబెట్టిందేమీ లేదన్నారు. ఐదు సార్లు చెన్నూర్ ప్రజలు వినోద్‌ను ఓడగొట్టడంతో బెల్లంపల్లికి తన రాజకీయ మకాం మార్చారన్నారు. రాజకీయంగా చెన్నూరులో చెల్లని రూపాయి బెల్లంపల్లి ప్రజల్లో ఎలా చెల్లుతుందని ఎద్దేవా చేశారు. దుబ్బబుచ్చయ్యపల్లిలో మహిళలతో మాట్లాడారు. ఆకెనపల్లి నుంచి బుచ్చయ్యపల్లికి బీటీ రోడ్డు వేయించానన్నారు. బీఆర్ఎస్ పార్టీ తరపున తనను గెలిపిస్తే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అర్హులైన ప్రతి ఒక్కరికీ బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలో ప్రకటించిన రూ.400కే వంట గ్యాస్ సిలిండర్, 18 ఏళ్లు నిండిన మహిళలకు రూ.3 వేల సాయం తదితర వాటిపై వివరించారు. అనంతరం పాతబెల్లంపల్లి, సోమగూడెం, కన్నాల గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి దుర్గం చిన్నయ్య తన ఎన్నికల ప్రచారాన్ని హోరెత్తించారు. ఎన్నికల ప్రచారంలో జడ్పీ వైస్ చైర్మన్ తొంగల సత్యనారాయణ, ఎంపీపీ గొమాస శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సింగం గణేశ్‌గౌడ్, సర్పంచ్ లు కారుకూరి వెంకటేశ్, పొలవేని మాధవి, పొట్లపల్లి ఉమాదేవి, వేముల కృష్ణమూర్తి, తాళ్లపల్లి అశోక్ గౌడ్, జిల్లపల్లి స్వరూప, ఎంపీటీసీ పొట్లపల్లి సుభాష్‌రావు, కలాలి శకుంతల, బీఆర్ఎస్ నాయకులు కొమ్మెర లక్ష్మణ్, గాజుల వెంకటేశ్వర్‌గౌడ్, ఇప్పరవి, ఆగిడి వెంకటేశ్వర్లు, గంధం తిరుపతి, బీఆర్ఎస్ అనుబంధ సంఘాల యూత్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

**చిన్నయ్య వెంటే మేము..**

బెల్లంపల్లి, నవంబర్ 5: ఎన్నో ఏళ్లుగా పరిష్కారానికి నోచుకోని సమస్యతో సతమతమవుతున్న మా గ్రామానికి బిడ్జి నిర్మించి రోడ్డు సౌకర్యం కల్పించిన బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య వెంటే మేమంతా ఉన్నామని తాండూర్ మండలంలోని గంపలపల్లి ప్రజలు తెలిపారు. ఆదివారం ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య నివాసంలో ఆగ్రామానికి చెందిన 50 మంది బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

**నెన్నెల మండలంలో..**

నెన్నెల, నవంబర్ 5 : నెన్నెల మండలంలో బీఆర్ఎస్ ప్రచారం జోరుగా సాగుతున్నది. గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికీ తిరిగి కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా దుర్గం చిన్నయ్యను గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ఇంటింటికీ పంచి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సాగర్ గౌడ్, సర్పంచ్‌లు గొర్లపల్లి బాపు, తిరుపతి రెడ్డి, రావు సత్యనారాయణ, కోఆప్షన్ సభ్యులు ఇబ్రహీం, నాయకులు రాంచందర్, ప్రతాప్ రెడ్డి, కొడిపె శంకర్, నాయకులు పాల్గొన్నారు.

**మాయగాళ్లను తరిమి కొట్టండి**

తాండూర్, నవంబర్ 5 : అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్ల కోసం వచ్చే మాయగాళ్లను తరిమి కొట్టాలని బుగ్గ దేవస్థానం చైర్ పర్సన్ మాసాడి శ్రీదేవి అన్నారు. బెల్లంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దుర్గం చిన్నయ్యకు మద్దతుగా బోయపల్లి సర్పంచ్ భీమ సునీత, బీఆర్ఎస్ నాయకుడు మాసాడి నారాయణ, ఉప సర్పంచ్ రౌతు వెంకటేశం, బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ఆదివారం సాయంత్రం బర్లగూడెంలో ఇంటింటా ప్రచారం చేశారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిగా, బెల్లంపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి దుర్గం చిన్నయ్యను హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా గెలిపించాలని విస్తృత ప్రచారం చేశారు. ఎన్నికలు రాగానే వచ్చి డబ్బు అహంకారంతో అవకాశవాద రాజకీయాలు చేస్తున్న వారిని తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ నాయకులు, తదితరులు ఉన్నారు.


వేమనపల్లి : ప్రచారంచేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


తాండూర్: బర్లగూడెంలో ప్రచారం చేస్తున్న బుగ్గ దేవస్థానం చైర్ పర్సన్ మాసాడి శ్రీదేవి, సర్పంచ్ భీమ సునీత, నాయకులు


నెన్నెల : మన్నెగూడెంలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు